01ATP14FFF.qxd:01ATP14FFF.qxd 01/01/01 6:42 AM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 15 ఆగస్టు 2022 పేజీలు : 04

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

Happy Independence Day

సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న మంత్రి జయరాం

సత్యసాయి మహాసమాధి దర్శనానికి వెళుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం

పుట్టపర్తిటౌన్, ఆగస్టు 14, ప్రభాతవార్త

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అయిన గుమ్మనూరు జయరాం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఆదివారం సాయంత్రం మంత్రి ప్రశాంతి నిలయంలోని శాంతి భవన్ అతిథి గృహానికి చేరుకున్నారు. అక్కడ ఆర్‌డిఓ భాగ్యరేఖ, పుడా ఛైర్మన్ లక్ష్మినరసమ్మ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, ట్రస్ట్ వర్గాలు స్వాగతం పలికారు. అనంతరం బాబా మహా సమాధిని మంత్రి దర్శించుకున్నారు. రాత్రికి ఇక్కడే బస చేసి సోమవారం జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొననున్నారు.

మంత్రికి ఘనస్వాగతం : శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరం సోమవారం పుట్టపర్తిలో తొలిసారిగా జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం పుట్టపర్తికి విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మాత్యులు గుమ్మను జయరాంకు అధికారులు

మిగతా 4 లో

నీలం సంజీవరెడ్డి ఇంటిని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

నీలం సంజీవ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్

అనంతపురం, ఆగస్టు 14 ప్రభావార్త బ్యూరో

ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి నివసించిన భవనాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సందర్శించారు. ఆదివారం ఉదయం స్థానిక లక్ష్మినగర్‌లోని నీలం సంజీవరెడ్డి ఇంటిని సందర్శించి ఆయన కుమారుడు నీలం సుధీర్‌రెడ్డిని ఆత్మీయంగా పలకరించారు. సంజీవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల కుటుంబ సభ్యులను కలిసి సన్మాన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అనంతరం నీలం సంజీవరెడ్డి జీవితంలోని ప్రముఖ ఘట్టాలకు సంబంధించిన ఫోటోలను వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా నుంచి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, స్వాతంత్ర్య అనంతరం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో రాణించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నుంచి భారత రాష్ట్రపతి వరకు అనేక పదవులను అలంకరించిన వ్యక్తి నీలం సంజీవరెడ్డి అని కీర్తించారు. గతంలో ట్రైనీ కలెక్టరుగా ఉన్న సమయంలో నీలం సంజీవరెడ్డి శత జయంతి వేడుకల సందర్భంగా ఆయన ఇంటిని సందర్శించే అవకాశం దక్కిందని,మరోసారి ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకల సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, ఆర్డిఓ మధుసూధన్, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, తహశీల్దారు శ్రీధర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడిపై.. తిరంగా జెండాతో పాటు వైసిపి జెండా

సర్కార్ బడిపై జాతీయ జెండాతో పాటు వైకాపా జెండాను కట్టిన దృశ్యం

గోరంట్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త : ఆగస్టు 15ను పురస్కరించుకుని 75 సంవత్సరాల వజ్రోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో పార్టీలకు అతీతంగా దేశవ్యాప్తంగా హర్ ఘర్ మిగతా 2 లో

02ATP27.qxd:02ATP27.qxd 01/01/01 6:11 AM Page 1

కల్వర్టు నిర్మించారు..రోడ్డుకు మరమ్మతులు మరిచారు..!

-పాత బళ్లారి రోడ్డులో వాహనాల రాకపోకలకు తప్పని ఇబ్బందులు

11వ వార్డు పాత బళ్లారి రోడ్డులో కల్వర్టు నిర్మించిన ప్రదేశంలో రోడ్డు దుస్థితి దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త : పట్టణంలోని 11వ వార్డు పాత బళ్లారి రోడ్డు ప్రాంతంలో పెద్ద కాలువపై నూతనంగా కల్వర్టు నిర్మించగా అక్కడ రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కల్వర్టు పూర్తిగా శిథిలమైపోవడంతో గత నెలలో నూతనంగా లక్షలాది రూపాయలు వ్యయం చేసి పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో కల్వర్టును నిర్మించారు. దీంతో ఇబ్బందులు తొలగిపోయాయని స్థానికులు, వాహన చోదకులు సంతోషపడ్డారు. అయితే కల్వర్టు నిర్మాణ సమయంలో ఇరుప్రక్కల తవ్విన గుంతలను పూడ్చి రోడ్డును చదును చేయకుండా వదిలేయడంతో చిన్న, పెద్ద వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కల్వర్టు ఎత్తుకు తగ్గట్టు రోడ్డు చదునుగా లేకపోవడంతో వేగంగా వెళ్లే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని పంచాయతీరాజ్, మేజర్ పంచాయతీ అధికారులు తక్షణం స్పందించి రోడ్డును చదును చేయించాలని స్థానిక ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో చేనేతల క్రియాశీలక పాత్ర

-వారసులను సన్మానించిన ఆప్కో రాష్ట్ర డైరెక్టర్ కొత్త శ్రీనివాసులు

చేనేత వర్గానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధులు యం.సి.నరసింహులును సన్మానిస్తున్న ఆప్కో రాష్ట్ర డైరెక్టర్ కొత్త శ్రీనివాసులు

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త : స్వాతంత్ర్య పోరాటంలో ఉరవకొండకు చెందిన చేనేతలు మిడతల చిన్న నరసింహులు, చెంగల సంజీవప్ప, సందా నారాయణప్ప తదితరులు క్రియాశీలక భూమిక పోషించారని ఆప్కో రాష్ట్ర డైరెక్టర్ కొత్త శ్రీనివాసులు కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తూ ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో ఆదివారం ఆయన పట్టణంలోని స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత యం.సి.నరసింహులు తనయులు యం.సి.నాగభూషణ, యం.సి.కరిబసప్పల ఇంటికి వెళ్లి వారికి షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాసులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పిలుపుతో విదేశీ వస్త్రాల బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం లాంటి ఉద్యమాల్లో ఉరవకొండకు చేనేతలు బ్రిటీషు పాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి చిరస్మరణీయులయ్యారన్నారు.

ప్రభుత్వ ఐటీఐ నూతన ప్రిన్సిపాల్‌గా ఎల్.నాగరాజు బాధ్యతల స్వీకారం

-అందరి సహకారంతో ఐటీఐను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వెల్లడి

నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎల్.నాగరాజు

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ (పారిశ్రామిక శిక్షణ సంస్థ) నూతన ప్రిన్సిపాల్‌గా ఎల్.నాగరాజు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటిదాకా అనంతపురం బాలికల ఐటీఐ శిక్షణాధికారి జి.మురళీధర్ ఇక్కడ ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా కొనసాగారు. ఈక్రమంలోనే జరిగిన బదిలీల్లో అనంతపురం బాలుర ఐటీఐ శిక్షణాధికారిగా పనిచేస్తున్న ఎల్.నాగరాజును పదోన్నతిపై ఉరవకొండ ఐటీఐ రెగ్యూలర్ ప్రిన్సిపాల్‌గా నియమించారు. ప్రిన్సిపాల్ ఐటీఐ కళాశాలకు చేరుకోగా సిబ్బంది స్వాగతం పలికి బాధ్యతలు స్వీకరించిన అనంతరం పూలమాలతో సన్మానించారు. నూతన ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు విలేఖరులతో మాట్లాడుతూ సిబ్బంది, విద్యార్థుల సహకారంతో ఐటీఐను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

విధిగా జాతీయ జెండాలను ఎగురవేయండి

-జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జండాల పంపిణీలో సీఐ వి.హరినాథ్

జైకిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్‌తో కలిసి వ్యాపారులకు జాతీయ జండాలను పంపిణీ చేస్తున్న సీఐ వి.హరినాథ్

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త : దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇల్లు, వ్యాపార, వాణిజ్య నముదాయాలు అన్నింటిపై నా విధిగా జాతీయ జండాలను ఎగురవేయాలని ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ పిలుపునిచ్చారు. జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్ నేతృత్వంలో అనంతపురం నగర డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్ సహకారంతో పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో వ్యాపార, వాణిజ్య సముదాయాల నిర్వాహకులకు జాతీయ జండాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వారివద్దకే వెళ్లి పంపిణీ చేశారు. బూదగవి, పొట్టిపాడు, పెద్దముష్టూరు గ్రామాలకు కూడా జండాలను పంపినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు షేక్షావలి, సురేంద్ర, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధి నిర్వహణ

ట్రాన్స్‌కో ఇఇని సన్మానిస్తున్న దృశం

గుత్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త : గుత్తి ట్రాన్స్‌కో డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకటరమణ అంకితభావంతో తమ విధులు నిర్వహించారని ట్రాన్స్‌కో జిల్లా ఎస్ఇ నాగరాజు పేర్కొన్నారు. ఆయన తిరుపతి బదిలీ అయిన నేపథ్యంలో స్థానిక స్పందన ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ డివిజనల్ అధ్యక్షులు రమణ, ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, ఇఇ దేవవ్యాస్, డిఇ మేఘరాజు, రంగస్వామి, రఘు, నరసప్ప, ఎఇ కుమార్, షాషావలి, లక్ష్మీకాంతరెడ్డి, నాగరాజునాయక్, రము, రామాంజినేయులు, పరమేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

మూడు ఇళ్లలో చోరీలు

గుత్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త : గుత్తి మున్సిపల్ పరిధిలోని ఆర్ఎస్‌లో వరుసగా మూడుఇళ్లలో చోరీలుజరిగాయి. సూరసింగనపల్లి కాలనీలో నివాసం ఎంటున్న రైల్వేడీజిల్‌షెడ్‌ఉద్యోగి ఎర్రిస్వామిరెడ్డి ఇంటిలో, సుందరయ్యకాలనీలో నివాసం వుండే నాయక్‌తో పాటు మరో మహిళ ఇంటిలో అగంతకులు చొరబడ్డారు. ఆయా చోరీల్లో 5 వేల నగదు చోరీఅయిన ట్లు తెలియవచ్చింది. అయితే ఇరువురు బాధితులు వారి గృహాల్లో లేకపోవడంతో పూర్తి వివరాలు తెలియరాలేదు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చని మీడియా సహకారంతో అసత్య ప్రచారం

- ఎంపి గోరంట్ల మాధవ్

విలేరులతో మాట్లాతున్న ఎంపి గోరంట్ల

గుత్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త : ఒక సామాజిక వర్గానికి చెందిన పచ్చని మీడియా సహకారంతో మార్పింగ్ చేయబడ్డ వీడియోపై తనపట్ల తెలుగుదేశం పార్టీ అసత్య ప్రచారానికి పాల్పడుతోందని హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయనపై వివాదం నెలకొన్న నేపథ్యంలో తొలిసారిగా జిల్లాకు వచ్చిన ఎంపికి సరిహద్దులో ఊబిచెర్ల వద్ద కురబ సంఘం నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో చంద్రబాబునాయుడు అదే అమెరికా ఫోరెన్సిక్ ల్యాబ్‌లో పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కేసులో రాష్ట్రాన్ని కెసిఆర్‌కు తాకట్టు పెట్టి చంద్రబాబు హైదరాబాద్ వదిలి అమరావతి చేరాడని ఎద్దేవా చేశారు. టిడిపి నాయకులు ఫోరెన్సిక్ నిపుణులు, న్యాయమూర్తులు, పోలీసులను అభినయిస్తున్నారని దుయ్యబట్టారు. జిల్లాలో ఉద్రిక్తత నెలకొన్న నేపథ్యంలో పోలీసుశాఖ ఆయనకు భారీ భద్రత కల్పించింది.

టీఎన్ఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

-ఎంపీ గోరంట్ల మాధవ్ జిల్లాకు వస్తున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త : తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టీఎన్ఎస్ఎఫ్) నాయకులకు ఉరవకొండ పోలీసులు ఆదివారం ముందస్తు అరెస్టు చేశారు. నగ్న వీడియోతో వివాదాల్లోకి చిక్కుకున్న తరువాత హిందూపురం పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్ తొలిసారి జిల్లాకు వస్తున్న క్రమంలో టీడీపీ అనుబంధ సంఘమైన టీఎన్ఎస్ఎఫ్ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తెల్లవారుజామున టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్‌లను అరెస్టు చేశారు.

ఆటోను ఢీకొన్న ట్రాక్టర్-నలుగురికి గాయాలు

-వైద్యుల సూచనలతో మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్రం తరలింపు

-అనంతపురం-బళ్లారి జాతీయ రహదారి హంద్రీనీవా కాలువవద్ద ఘటన

ప్రమాద స్థలిలో ఆటో, గాయపడిన వ్యక్తితో వివరాలు సేకరిస్తున్న సీఐ వి.హరినాథ్

గాయపడిన వారి దృశ్యాలు

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంవద్ద హంద్రీనీవా కాలువ సమీపంలో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం ఆటోను ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఆటోలోని నలుగురు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, బాధితుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామానికి చెందిన ఆటో (నంబర్: ఏపీ02 టిఎఫ్ 1857) ప్రయాణీకులను ఎక్కించుకొని ఉరవకొండకు వస్తుండగా హంద్రీనీవా కాలువవద్ద ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ (నంబర్: ఎపి 39 టిటి 2590) ఆటోను ఢీకొని రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. దీంతో ఆటోలోని చిన్నకౌకుంట్లకు చెందిన మల్లేశప్పగారి పెద్దన్న, చిన్నకౌకుంట్లకు చెందిన మానుకింద రత్నమ్మ, పెద్దముష్టూరుకు చెందిన మీనుగ ఎర్రిస్వామి, చిన్నముష్టూరుకు చెందిన లాలుస్వామి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ సిబ్బందితో ఆసుపత్రికి చేరుకొని బాధితుల ద్వారా ఘటనపై ఆరాతీసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

జాతీయ జెండాలను పంపిణీ చేసిన లయన్స్‌క్లబ్

-కొనసాగిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్

క్లాక్‌టవర్ సర్కిల్‌లో జాతీయ జండాలను పంపిణీ చేసిన లయన్స్‌క్లబ్ ప్రతినిధుల దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త : ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ లయన్స్‌క్లబ్ ఆదివారం ప్రజలకు జాతీయ జండాలను పంపిణీ చేసింది. ఉదయం స్థానిక క్లాక్‌టవర్ సర్కిల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దాతలైన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు టి.గణేష్‌బాబు, ఎస్.కృష్ణమోహన్‌ల నేతృత్వంలో 300 జాతీయ జండాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తూ వజ్రోత్సవ వేడుకలు జరుపుకొంటుండటం ఎంతో గర్వంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున, కార్యదర్శి బి.లక్ష్మినారాయణ, ప్రతినిధులు యేళ్ల ప్రభాకర్‌నాయుడు, యం.సి.నాగభూషణ, పి.జి.ఎస్.నూర్‌మహమ్మద్, జి.కె.శ్రీధర్, యం.విశ్వనాథ్, సాదు విక్రమ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఐదుకల్లు-బ్రహ్మసముద్రం ప్రధాన రహదారి పనులు ప్రారంభం

రోడ్డు పనులనుప్రారంభిస్తున్న వైసీపీ నాయకులు

శెట్టూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం పట్టణం నుంచి ఐదుకల్లు-బ్రహ్మసముద్రం వెళ్లేప్రధాన రహదారికి మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ ఆదేశాల మేరకు తాత్కాలిక మరమ్మత్తుల పనుల భూమి పూజ వైసీపీ నాయకులు డిసిసి బ్యాంక్ డైరెక్టర్, సింగిల్ విండో అధ్యక్షులు యు.రామాంజినేయులు, ఐదుకల్లు సర్పంచు విరుపాక్షిగౌడ్, యాటకల్లు సర్పంచు ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై స్పీడు బ్రేకర్లు వేయండి

బొమ్మనహాళ్, ఆగస్టు 14 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రధాన రహదారి, కళ్యాణదుర్గంకు వెళ్లే రహదారిపై జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వెంకటేశ్వర దేవాలయం, గోనేహాళ్ క్రాస్ మారుతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాలల విద్యార్థులకు ఇబ్బంది కరంగా ఉందని, ఆర్‌అండ్‌బి అధికారులు స్పీడు బ్రేకర్లు వేసి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. స్పీడు బ్రేకర్లు లేని కారణంగా తరచూ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, టిప్పర్లు, అతివేగంగా వెళ్తుండటంతో ప్రమాదలు జరుగుతున్నాయని, ప్రమాదాలను అరికట్టాలని వారు కోరారు. విద్యార్థులు తరచూ ప్రధాన రహదారిపై రావడం, విరామ సమయంలో గృహాలకు వెళ్లాలన్నా ఇబ్బంది కరంగా ఉందని వారు తెలిపారు. ఇప్పటికైన అధికారులు చర్యలు తీసుకుని స్పీడ్ బ్రేకర్లు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఆలయాలకి వెళ్లే భక్తులు, గ్రామస్తులు కోరుతున్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

సమావేశంలో జిల్లా అధ్యక్షులు పెద్దన్న మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్నగౌడ్, కార్యదర్శి జయరామప్పలు పేర్కొన్నారు. స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో ఆదివారం జరిగిన నూతన కమిటీ ఎంపిక కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షునిగా అబూబకర్, కార్యదర్శిగా రామమోహన్, కోశాధికారిగా ఫకృద్దిన్, అదనపు కార్యదర్శిగా కుళ్లాయిబాబుతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మప్ప, వరదరాజులు, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రైతులకు ఎరువులు అందించండి

బొమ్మనహాళ్, ఆగస్టు 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాలలో రైతులకు సకాలంలో రసాయనిక ఎరువులు అందించి ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో తుంగభద్ర ఆయకట్టు కింద సాగు చేసే రైతులకు అవసరమైన కాంప్లెక్స్, యూరియా, డిఎపి, పొటాషియం ఎరువుల కొరత తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా జింగ్ సల్ఫేర్ వరి మాగాని సాగు చేడానికి గతప్రభుత్వాలు రైతులకు ఉచితంగా కొన్ని సబ్సిడిపై అందించేవారు, కౌలు రైతులకు పంట సాగు చేసే రైతులకు సంవృద్ధిగాఎరువులు దొరికేవని, ప్రస్తుతం రాష్ట్ర, కేంద్ర, ప్రభుత్వాలు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం అప్‌లోడ్ చేసి వేలిముద్రలు లేకుండా ఎరువులు ఇవ్వడం లేదని, ఇది ఎంత వరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు ఎరువులను అందించాలని వారు కోరారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

పూర్వపు విద్యార్థులు కలిసిన దృశ్యం

గుత్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త : తమ విద్యాభ్యాసం ముగించుకుని వివిధ వృత్తుల్లో స్థిరపడి జీవనం సాగిస్తున్న పూర్వపు విద్యార్థులు ఒక్కచోట చేరుకుని గత స్మృతులు నెమరువేసుకుంటూ ఆనందంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. గుత్తిఆర్ఎస్ బాలికోన్నత పాఠశాలలో 1996-97 విద్యాసంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన ఆ విద్యార్థులు గత 26 సంవత్సరాల తరువాత అపూర్వ కలయిక వేడుకను ఘనంగా నిర్వహించారు. పరస్పరం ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురువులైన నాగరాజు, ఖాజాహుసేన్, గోపి, జగదీవమ్మ, లిడియా, వీరసేనారెడ్డి, గిరిజ, బాలకృష్ణ, కవితలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో పూర్వపు విద్యార్థులు హాజరయ్యారు.

నీటి నిల్వ రైతు కన్నీటి తుడుపు - ఉమాదేవి

ఉమాదేవిని సన్మానిస్తున్న దృశ్యం

వజ్రకరూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త : చెరువులు, కుంటల్లో నీరు నిల్వ వుంటే రైతుల కన్నీటి తుడుపు అవుతుందని అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి సతీమణి ఉమాదేవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మేజర్ పంచాయతీ అయిన కొనకొండ్లలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద కుంటల్లో పూడికతీత, మెరుగైన భవిష్యత్తు కొరకు జల వనరుల సంరక్షణ కార్యక్రమాన్ని దాదాపు 5 లక్షల రూపాయల వ్యయంతో పనులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమాదేవి విచ్చేసి గంగపూజ చేసి జలహారతి పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు, రైతుకూలీలు,కార్మికులు, బడుగు, బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలంటే శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భజలాలు పెంపొందించుకోవడం ద్వారా సాగుభూమిలో భూసారం పెరిగి దిగుబడులు అధికమై రైతులు లాభాలబాట నడుస్తారన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రజలు దేశభక్తిని పెంపొందించే క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రజలందరూ తెలుసుకుని చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా సామాజికంగా సాంకేతికంగా అభివృద్ధి చెందేలా ప్రతి భారతీయుడు ముందుకు రావాలన్నారు. ముఖ్యంగా యువత దేశభక్తిని కలిగి వుండి క్రమశిక్షణ ఏకాగ్రత పట్టుదలతో వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. ఎంతో మంది దేశనాయకుల పోరాట ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని వారిని ఆదర్శంగా తీసుకుని యువతముందుకుసాగాలన్నారు. భారతదేశంసర్వమతాల సమ్మేళనమని, ఖనిజ సంపదలకు లోటులేదని ఎన్నో జీవనదులు వున్నాయని వాటిని సక్రమమైన మార్గంలో అభివృద్ధిచేస్తే ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో వుంటుందని ఆమె గర్వంగా తెలిపారు. అనంతరం ఉమాదేవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగు కో ఆర్డినేటర్ రామాంజినేయులు, ఉపాధి హామి పథకం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభాకర్, టెక్నికల్ అసిస్టెంట్ హరికృష్ణ, ఫీల్డ్‌అసిస్టెంట్లు వడ్డేగోవిందు, చుక్క రాజు, సర్పంచు ఇందిరమ్మ, ఎంపిటిసి పాపన్న, పంచాయతీవార్డు మెంబర్లు, వైసిపి నాయకులు చుక్క మల్లికార్జున, చౌడమ్మఅవ్వ, గురుప్రసాద్, మాజీ ఉపసర్పంచు గురుప్రసాద్, లాలెప్ప, మందలాది మంది గ్రామప్రజలు పాల్గొన్నారు.

భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం.

-సిపిఐ ఆధ్వర్యంలో భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ

సిపిఐ అధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 14 ప్రభాతవార్త : మతోన్మాదశక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని, లౌకిల ప్రజాస్వామ్యవాదాన్ని కాపాడుకుందామని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సంజీవప్ప, తాలూకా కార్యదర్శి గోపాల్‌లు పేర్కొన్నారు. 75వ స్వాతంత్ర్యోధ్యమ ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని టీ సర్కిల్ నుండి శ్రీ పిర్దిసాయిబాబా మందిరం వరకూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకుఏలు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోధమంలో కమ్యూనిస్టు నాయకులకు మహోన్నత చరిత్ర ఉందని పేర్కొన్నారు. బ్రిటిష్ వారు మీటర్, కాన్పూర్, పెషావర్ కుట్రకేసులు బనాయించారన్నారు. భారత స్వాతంత్ర్యోధ్యమంలో కమ్యూనిస్టుల బలిదానాలు దాగి ఉన్నాయన్నారు. 2002 వరకూ జాతీయ పతాకాన్ని అర్ఎస్ఎస్ తన కార్యాలయంపై ఎగురవేయలేదని, అర్ఎస్ఎస్‌కు, బిజెపికి జాతీయ ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేదని అన్నారు. జాతీయ భావజాలం లేని బిజెపి నేడు ప్రభుత్వ రంగసంస్థలు రైల్వేలు, ఎల్ఐసి, విమానయానం, బిఎస్ఎన్ఎల్, రక్షణ, విశాఖ ఉక్కు లాంటి సంస్థలను కార్పొరేట్ సంస్థలకు విక్రయించేందుకు సిద్ధమౌవుతున్న కుహనా దేశభక్తులు నరేంద్రమోడీ అంటూ మండిపడ్డారు. 75 సంవత్సరాలు గడచినా సొంత ఇల్లులేని నిరుపేదలెందరో దేశంలో ఉన్నారని, వారందరూ ఇంటిపై జండాను ఎగురవేయాలని పిలుపినివ్వడం దారుణమన్నారు. జాతీయ ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాదుల నుండి లైకిక ప్రజాస్వామ్యాన్నిర సామాజిక న్యాయాన్ని పరిరక్షిస్తూ జాతీయ స్వాతంత్ర్యోమ వారోత్సవాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాదేవి, నరసింహులు, శివలింగప్ప, నాగరాజునాయక్, జయరాం, హనుమంతు, అశ్వర్థ,బుడేన్, ఓంకార్ ప్రకాష్ సాయి పాల్గొన్నారు.

పటమ దేవరలో పాల్గొన్న ఎమ్మెల్సీ

దేవరలో పాల్గొన్న ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి

విడపనకల్లు, ఆగస్టు 14 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని చీకలగురికి గ్రామం నందు ఆదివారం పటమదేవర కార్యక్రమంలో ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి విడపనకల్లు మాజీ ఎంపీపీ రమాణారెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని కురుబల ఆహ్వానం మేరకు వారు దాదాపు తొమ్మిది సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే పటమదేవర కార్యక్రమంలో పాటు బీరప్ప స్వాముల ఊరేగింపు గోరవయ్యల ప్రదర్శన చేశారు. గ్రామంలోని భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్సీ

విడపనకల్లు, ఆగస్టు 14 (ప్రభాతవార్త) : మండల పరిధి లోని గడేకల్లు గ్రామంలో ఆదివారం వైసీపీ నాయకులు తాసి లాలెప్ప కుమార్తె రిసెప్షన్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి నూతనవధువరులు ఉపాధ్యాయ పాల్గొని నూతన వధువరులు కిశోర్‌కుమారెడ్డి, లక్ష్మీ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భీమరెడ్డి పంపాపతి సర్పంచ ఉమాశంకర్, ఉప సర్పంచ్ రాము ఎంపీటీసీ ఓబులేసు, వైసీపీ నాయకులు వన్నూరస్వామి, ఎర్రిస్వామి మేకల చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

వధూరువరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్సీదంపతులు

అంభేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు

అంభ

03ATP14.qxd:03ATP14.qxd 01/01/01 6:26 AM Page 1

మీడియా, పార్టీలు, నాయకులు కొన్నింటి మీద స్పందించి.. మరికొన్నింటి మీద స్పందించకపోవడం దుర్మార్గం - ఆంధ్ర బహుజన ప్రజా వేదిక

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

మీడియా, పార్టీలు, నాయకులు కొన్నింటి మీద స్పందించి.. మరికొన్నింటి మీద స్పందించకపోవడం దుర్మార్గమని ఆంధ్ర బహుజన ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంపావతి గోవిందు పేర్కొన్నారు. ఆదివారం వారు స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎంపి గోరంట్ల మాధవ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరాం, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్లరామయ్య, ఎంపి రఘురామయ్యకృష్ణరాజు, తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, టీడీపీ ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు బికె.పార్థసారథి, కందికుంట వెంకటప్రసాద్, అత్తార్ చాంద్ బాషా, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్. రాజు, చంద్రదండు వ్యవస్థాపకుడు ప్రకాష్‌నాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంటి యాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి మీసాల వేమయ్య యాదవ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ, ఇతర పార్టీల నాయకులు తదితరులు ఎంపి న్యూడ్ వీడియోపై ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా

మాట్లాడుతున్న ఆంధ్ర బహుజన ప్రజా వేదిక నాయకులు

పార్టీలు, నాయకులను, వీడియో ను కూడా అభినందిస్తున్నామని, అయితే ఇలాంటి వాటిపై స ంపదించే వధంగా, మీడియా, నాయకులు రెండు రాష్ట్రాల్లో బహుజన మహిళలను అత్యాచారాలు చేసి, హత్యలు చేస్తే కనీసం ఒక్కసారి కూడా చూపని మీడియాను, ఒక్కసారి కూడా స ంపదించని నాయకులను ఈ సందర్భంగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డప్ప, రంగనాయకులు, శ్రీనివాసులు, సుబ్బారాయుడు, రిటైర్డ్ లెక్చరర్ నారాయణ, డాక్టర్ కుళ్లాయప్ప, పిడుగు శ్రీనివాసులు, కోటిమల్లేష్, శ్రీహరి, కాటమయ్య, పూసల మధు, పూసల వెంకటేష్, బాబయ్య, రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

అనంతపురం రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త:

స్వాతంత్ర వేడుకలని పురస్కరించుకుని సిపిఐ రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీ నుంచి కళ్యాణదుర్గం బైపాస్ వరకు జాతీయ జెండా పట్టుకుని సిపిఐ జిందాబాద్,ఇంక్విలాబ్ జిందాబాద్, లాల్‌నీల్ జిందాబాద్ అంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ మన భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం రావడానికి మన ఆంధ్రరాష్ట్రం నుంచి ఎంతో మంది కమ్యూనిస్ట్ యోధులు కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి,ఐదుకల్లు సదాశివన్, తరిమెల నాగిరెడ్డి, ఆదినారా యణరెడ్డి,గణేనాయక్, విధ్వన్ విశ్వం, గుత్తి రామకీష్ణ,పూలకుంట సంజీవులు,పార్వతమ్మ,ఇల్లూరి కేశమ్మ, ఐదుకల్లు రాజమ్మ, చెట్ల రుద్రప్ప, ఇలా ఎంతో మంది కమ్యూనిస్ట్ నాయ కులు పోరాట ఫలితమే మనకు స్వాతంత్రం రావడం జరిగిందన్నారు. దున్నేవాడికి భూమి ఉండాలని కుల, మతాలకు, పేద,ధనిక అనే వ్యత్యసం లేకుండా ఉండాలనే నినాదంతో నాటి నుంచి నేటి వరకు భారత కమ్యూనిస్ట్‌లు పోరాడుతూనే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శినరేష్, రాకెట్ల రాము, అక్కులప్ప, అప్పిరెడ్డి, నరసింహులు, గోవిందు, సుబ్బారాయుడు, రాజు,రెడ్డప్ప,వేణు, పాండు, విజయ్, రాంబాబు, నారాయణస్వామి, గోపాల్,అంజి,శంకర్,హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ చేస్తున్న సిపిఐ నాయకులు

ఆగస్ట 15వ తేదిన జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన ఉండదు - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, ఆగస్టు 14 ప్రభాతవార్త

స్వాతంత్ర్యం దినోత్సవం పురస్కరించుకుని ఆగస్టు 15వ తేదిన జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం ఉండదని జిల్లాఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

డిగ్రీ ఆవర సెమిస్టర్ ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) బిఎ, బికాం, బిఎస్సీ, డిగ్రీ ఆరవ సెమిస్టర్ 2021-2022 విద్యా సంవత్సరము సంబంధించిన పరీక్ష తుది ఫలితాలను కళాశాల ప్రధానాచార్యులు డా.ఎసిఆర్ దివాకర్‌రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జిమినేషన్స్ డా.జివి.చలపతి విడుదల చేశారు. ఈ ఆరవ సెమిస్టర్ పరీక్షల 1598 విద్యార్థులు హాజరు కాగా, అందులో 1212 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధజంచారు. మొత్తం మీద 76 శాతంమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడమైందని ప్రధానాచార్యులు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ పేర్కొని ఫలితాల మెరుగుదల వృద్ధిపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎసిఓఇలు డా.జి.రాజశేఖర్, డా.డి. సహదేవుడు, యం.శివశంకర్, శ్రీపులిసింగ్, రమణ, కళాశాల ఉపప్రధానాచార్యులు, ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పది నిమిషాల్లో బాలుడి ఆచూకీ కనుగొన్న పోలీసులు - అభినందించిన ప్రజలు, తల్లిదండ్రులు

అనంతపురం క్రైం, ఆగస్టు 14 ప్రభాతవార్త

అనంతపురంలోని రుద్రంపేట ప్రాంతానికి చెందిన శశికాంత్‌రెడ్డి అనే 7 సంవత్సరాల బాలుడిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారని అదే కాలనికి చెందిన ఓ మహిళ బాలుడి తండ్రి సుధాకర్‌కి ఫోన్ చేసింది. కంగారుపడిన బాలుడు తండ్రి సుధా కర్‌రెడ్డి భయాందోళన చెంది 4వ పట్టణ పోలీసులకు కానిస్టేబుల్ దేవల నాయక్‌కు సమాచారం చెప్పారు. వెంటనే కానిస్టేబుల్ ఈ విషయాన్ని సిఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని సిఐ అధికారులకు సైతం తెలియజేశారు. 10 నిమిషాల్లోనే సిఐ తన సిబ్బంది తో టెక్నికల్ ఆధారంగా బాలుడి ఆచూకీ కనుగొన్నారు. అయితే బాలుడు శశికాంత్‌రెడ్డి తన మిత్రుడు భవిష్‌తో కలిసి సైకిళ్లలో ఆలమూరు పరిసర ప్రాంతాలకు వెళ్లినట్లు తెలుసుకున్నారు. శశికాంత్‌రెడ్డిని సిఐ జాకీర్‌హుస్సేన్‌ఖాన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అప్పగించారు. భయాందోళనకు గురైన తల్లి దండ్రులు బాలుడి ఆచూకీ తెలియడంతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాలుడిని తండ్రికి అప్పగిస్తున్న పోలీసులు

అండర్-17 నేషనల్ ఎంపికైన అనంత టెన్నిస్ బాల్ క్రికెట్ క్రీడాకారులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

టెన్నిస్‌బాల్ క్రికెట్ అనంతపురం అండర్-17 జిల్లా జట్టు నుంచి నేషన ల్‌కు క్రీడాకా రులు ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ సెక్రెటరీ ఆర్‌డి.ప్రసాద్ తెలిపారు. ఇందుకు అనంతపురం టెన్నిస్‌బాల్ క్రికెట్ సెక్రెటరీ సి.అన్వర్‌బాషా క్రీడాకారులను అభినందించారు. బాలురు విభాగంలో నేహాన్, జామ్, ముఖేష్, నంద, యోగేష్, నందకిశోర్, మనోజ్, వేణుగోపాల్, నయూడు, సంతోష్, ఇమాన్యుయేల్, బాలికల విభాగంలో సమత, జేస్సిక, సంధ్య కోచ్‌గా షేక్ షాహిదాని నియమించారు.

అండర్-17 నేషనల్ జట్టుకు ఎంపికైన టెన్నిస్‌బాల్ క్రీడాకారులు

విద్యుత్‌శాఖలో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విడతల వారీగారెగ్యులర్ చేయాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

విద్యుత్‌శాఖలోని కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమానపనికి సమానవేతనం ఇవ్వాలి విడదల వారిగా పోస్టులను రెగ్యులర్ చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టు కోవాలని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు పశ్చిమ రాయలసీమ నియోజ వర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎస్.గైబువల్లి ఒక ప్రకటన ద్వారా కోరారు.

ఎస్.గైబువల్లి

ఇటుకలపల్లి గ్రామంలో జాతీయ జెండాలతో ర్యాలీ

అనంతపురం రూరల్, ఆగస్టు14ప్రభాతవార్త:

ఆజాదిగా అమృత్ మహోత్సవ వేడుకలలో భాగంగా హార్ ఘర్ తిరంగా అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి పంచాయితీలో గ్రామ సర్పంచ్ భాస్క ర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పంచాయితీ,సచివాలయ సిబ్బ ంది, వలంటర్లీ జాతీయ జెం డాతో గ్రామ వీధులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆజాదిగా అమృత్ మహోత్సవలో భాగంగా హార్ ఘర్ తిరంగా సందర్భంగా ప్రతి గ్రామంలోని ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ఇటుకల పల్లి గ్రామంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి గ్రామంలోని ప్రతి ఇంటికి జాతీయ జెండాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, ఎంపిటిసి,పంచాయితీ,సచివాలయ సిబ్బంది, వలంటర్లీ, అంగన్‌వాడి కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు, గ్రామైక్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇటుకలపల్లి పంచాయితీలో జాతీయ జెండాలతో ర్యాలీ చేస్తున్న దృశ్యం.

విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతాం - పి.యాలేరు సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి

ఆత్మకూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త

విద్యాభివృద్ధికి పాటుపడుతూ విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తామని పి.యాలేరు సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని పి.యా లేరు గ్రామంలో ఆదివారం సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి ఎస్సీ, ఎస్టీ నిరుపేద విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యశించి సమాజాన్ని చదువుతూ దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం సర్పంచ్‌లకు అందిస్తున్న గౌరవ వేతనాన్ని నిరుపేద ప్రజల ఉపయోగార్థం వినియోగి స్తామని తెలిపారు. మానవునిగా జన్మించిన ప్రతిఒక్కరూ సమాజంలో విలు వలతో జీవించటం చాలా అవసరమని.. సంపాదన శాశ్వితం కాదని.. జీవి తాన్ని సంతోషంగా గడపటం ముఖ్యమం టూ సంపాదించిన దానిలో కొంత దేవునికి, సేవా కార్యక్రమాలకు ఉపయో గించటం ద్వార పుణ్యఫలం సిద్ధిస్తుం దని తద్వార పరమాత్ముని కృపను పొందవచ్చన్నారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుం దని శాస్త్ర సాంకేతిక రంగంలో దూసుకెళ్తున్న సమాజంలో విద్యార్థులు అన్నిరంగాల్లో రానించాలని ఈక్రమంలో నిరుపేద విద్యార్థులకు విద్య, ఆరో గ్యం పరంగా అవసరమైన సహాయ సహకారాలను అందజే స్తామని సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి వెల్లడించారు. ఈకార్యక్రమంలో గ్రామపం చాయతీ 3వ వార్డు సభ్యురాలు వెంకటేశ్వరమ్మ, వైసీపీ నాయకులు పి.ప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాసులు, ఓబుళేసు, నిరుపేద విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో వైసీపీ వచ్చిన నాటినుంచి స్వాతంత్ర్యం పోయింది

అనంతపురం అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

వైఎస్ఆర్ సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్కరికీ కూడా స్వాతం త్ర్యం అనేది లేకుండా చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులు ఆన వాయితీగా మారింది. బడుగు బల హీన వర్గాల పట్ల అని చేవేత అధికమైంది. తిరుగు బాటు తీవ్రమైందని హెచ్చరిస్తున్నాం. ముఖ్య మంత్రి అసెంబ్లీ పోవాలంటే పోలీసుల బం ధోబస్తు, గడపగడపకు ఎమ్మెల్యేలు పోవాలంటే బందోబస్తు.. బంధోబస్తు ఎంపి మాధవ్ అనంతపు రానికి రావాలంటే, టిడిపి నాయకు లను ముంద స్తు అరెస్టు చేయడం, ఏ ఒక్క ప్రజా ప్రతినిధిధులు పోలీసులు లేకుండా గడప నుంచి కాలు బయటపెట్ట లేకపోతున్నారు. పిరికిపందల చర్య అని హెచ్చరిస్తున్నాం. బిసి సెల్ అధ్యక్షులు గోపాల్‌గౌడ్, బిసి సెల్ కార్యదర్శి హస్సేన్ వలి, రామాంజి, సంతోష్‌నాయక్, సాకేబ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సిఎస్ఐ చర్చిలో జాతీయ జెండా ఆవిష్కరణ

అనంతపురం అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకుని సిఎస్ఐ చర్చి పాస్టర్ బెన్‌హార్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 75వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకుని నర్వహిస్తున్న ఆజాదికా అమృత్‌మహోత్సవ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వా మ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్‌సుధాకర్, పాస్టరమ్మ, మంజుల, ట్రెజరర్ గ్లోరీ, టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్, దేవ, కరుణమ్మ, దేవరాజు, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బన్‌హార్‌బాబు

ఏమి సాధించావని హంగామా..? మాధవ్

అనంతపురం అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

ఏమి సాధించావని హంగామా మాధవ్ అంటూ తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటప్ప, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మినరసింహా, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దూదేకుల రఫి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వారం రోజులుగా న్యూడ్ వీడియోతో హల్‌ఛల్ చేస్తున్న గోరంట్ల మాధవ్ ఈ రోజు ఏం గనకార్యం సాధజంచారని ఉమ్మడి జిల్లాకు హంగు ఆర్భాటంతో వస్తున్నావని వారు ప్రశ్నించారు. తెలుగు దేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులను కార్యకర్తలను పోలీసు అధికారులు అడ్డుపెట్టుకని ముందస్తుగా అరెస్టులు చేయించి స్టేషన్లలో నిర్భం దించి ఈ రోజు నువ్వు ఈ జిల్లాకు వచ్చే పరిస్థితి వచ్చిందంటే నీ రాజకీయ భవిష్యత్తు అంధకారం అయిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు లక్ష్మి నరసింహా, రాష్ట్ర అధికార ప్రతినిధి దూదేకుల రఫి పాల్గొన్నారు.

తెలుగు యువత నాయకులు

టిడిపి మాజీ కార్పోరేటర్ వంకదారి వెంకట కృష్ణని పరామర్శించిన వన్నూరు

అనంతపురం అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

అనంతపురం టీడీపీ నేత, మాజీ కార్పోరేటర్ వంకదారి వెంకట కృష్ణ ఇటీవల అనారోగ్యంతో బెంగుళూరు ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో అంనతపురంలోని తన స్వగృహానికి చేరుకోవడంతో అతన్ని పరామర్శించడానికి టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు వన్నూరు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంగా కోలుకోవా లని ఆకాంక్షించారు. తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి కోరారు.

సమావేశమైన వడ్డెర సంఘం నేతలు

అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో

నల్లమాడ మండలం ఎర్రవంకపల్లి గ్రామంలో వడ్డెర కుల సంఘం పెద్దలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి జెరిపిటి కృష్ణమూర్తి జిల్లా ఉపాధ్యక్షులు సిమెంట్ పోలన్న కుంచపు వెంకటేష్, కోశాధికారి దలవాయి మారెప్ప, పెద్దలు వడ్డెర సంఘం నాయకులు గంగులప్ప శ్రీరాములు ఆదివడ్డే వెంకటేష్ తదితర వడ్డెర సంఘం సీనియర్ నాయకులు కుల సమస్యలపై రాజ్యాధికారం కోసం భవిష్యత్తు కార్యచరణ గురించి చర్చించడం జరిగింది. దలవాయి వెంకటరమణ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవతసరాలు అయినప్పటికీ మన వడ్డెర జాతి రాజకీయంగా ఎంతో వెనుకడి ఉందన్నారు. ఈ రాష్ట్ర సంపదలో కానీ ఓటు వేయడం లోకానీ ప్రభుత్వాలు చేసిన అప్పులోకాన్ని సమానంగా ఉన్నాం. కానీ ఉద్యో గాల్లో కానివ్వండి రాజకీయంగా మనకు సముచిత స్థానం కల్పించలేదన్నారు. కేవలం ఓటు వేసే యంత్రాలుగానే చూస్తూ వడ్డెర జాతిని గుర్తించి ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ, స్థానాలు ఇచ్చి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించిన రాజకీ య పార్టీకి మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర జాతి మద్దతు ఇచ్చి ఆపార్టీని గెలిపించుకోవాల్సి న బాధ్యత ఉందని పిలుపునిచ్చారు.

ఆలయం వద్ద వడ్డెర సంఘం నేతలు

స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యునిస్టులపాత్ర కీలకం - సిపిఐ నాయకులు రామాంజినేయులు

శింగనమల, ఆగస్టు 14 ప్రభాతవార్త

.స్వాతంత్ర్యం ఉద్యమంలో కమ్యునిస్టుల పాత్ర చాలా కీలకమని సీపీఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజి నేయులు పేర్కొన్నారు. 76వ సం వత్సరంలోకి అడుగు పెడుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్ర ంలోని సీపీఐ కార్యా లయం నుంచి మండల కార్యదర్శి తరిమెల రామాం జినేయులు, అధ్యక్షతన శింగనమల నుంచి శివపురం, బండమీదపల్లి, పోతురాజుకాలువ, పెరవలి, నాయిన వారి పల్లి క్రాస్, జలాలపురం, జునలా కాలువ, అనంతరాయుని పేట, కొరివిపల్లి, చీలేపల్లి, సలకం చెరువు, చిన్న మట్ల గొంది, పెద్దమట్ల గొంది, గోవిందరాయునిపేట మీదుగా బైక్‌ర్యాలీగా శింగనమలకు చేరుకున్నారు. అనంతరం తరిమెల రామాంజినేయులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యునిస్టుల పాత్ర కీకలమని, వారి పోరాటాలను నిరంతరం నెమరవేస ుకోవాలన్నారు. స్వాతంత్ర్య పోరాటం కోసం కమ్యునిస్టుల కృషి ఎనలేనిదని, వారి అడుగు జాడల్లో మనం నిరంతరం నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, ఓబిరెడ్డి, కోనప్ప, స్వరనాగప్ప, రవిశంకర్, ప్రభాకర్, రామ్మోహన్, రాజశేఖ ర్, నారాయణ స్వామి, రమేష్, రాజు, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు రామాంజినేయులు

వివాహ వేడుకల్లో పాల్గొన్న కేశవరెడ్డి

శింగనమల, ఆగస్టు 14 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం రేగడికొత్తూరు గ్రామంలో పెద్దఓబులేసు కుమారుడు వివాహ వేడుకకు ఆదివారం నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా టీడీసీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి, బాలకోనంకి, తదితరులు హాజరైన నూతన వధువరులను ఆశీర్వదించారు.

వధువరులను ఆశీర్వదిస్తున్న టీడీపీ నేతలు

వివాహానికి ఆర్థిక సహాయం

శింగనమల, ఆగస్టు 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామానికి చెందిన వి.లక్ష్మక్క- వన్నూరప్ప కుమారుడు రాజు వివాహానికి ఆదివారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతి నిధి దండు శ్రీనివాసులు రూ. 10వేలు ఆర్థిక సహాయం అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబ వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరమని, వారి వైవాహిక జీవితం ఆనందంగా, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి గంపయ్య,నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

ఆవులకృష్ణ అరెస్టును ఖండించిన టీడీపీ నేతలు

శింగనమల, ఆగస్టు 14 ప్రభాతవార్త

జిల్లా తెలుగు దేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు ఆవులకృష్ణయ్యను పోలీసులు అరెస్టు చేయడాన్ని తెలుగు దేశం పార్టీ బిసి నేటలు ఖండించారు. ఆదివారం నియోజకవగ్ర పరిధిలోని గార్లదిన్నె పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ఆవుల కృష్ణయ్యను తెలుగు దేశ పార్టీ నేతలు కోయగూర పెద్దన్న, పెద్దనాగముని, చెంద్రాయుడు, మర్తాడు సుబ్బయ్య, నారాయణస్వామి, తదితరులు వెళ్లి పరామర్శించారు. అనంతరం వారు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. ఆవుల కృష్ణయ్యను ఇల్లూరు రామాంజినేయులను అరెస్టు చేయడం దారుణమని ఎంపి గోరంట్ల మాధవ్ ఏం ఉద్దరించారని జిల్లాకు వస్తున్నారని ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్‌ను అడ్డుకుంటారని, అరెస్టు చేయడం తప్పన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పనులు మానుకోవాలని రాబోయే కాలంలో ప్రజలు తగిన తీర్పును ఇస్తారని వారు పేర్కొన్నారు.

ఆవుల కృష్ణను పరామర్శిస్తున్న టీడీపీ నేతలు

సీపీఐ ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్

అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో

భారత కమ్యునిస్టు పార్టీ ఆధ్వర ంయలో ఆదివారం జిల్లా కేంద్రంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి జాఫర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగదీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాల ప్రదర్శనతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. నగరం ఓలని క్లాక్‌టవర్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సప్తగిరి సర్కిల్, సూర్యనగర్ సర్కిల్, గాంధీ బజార్, తాడిపత్రి బస్టాండ్ మీదుగా సీపీఐ జిల్లా కార్యాలయానికి చేరుకుంది. ఈసందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. 75ఏళ్ల స్వాతంత్ర్య భారతావని సాధజంచిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రతిపౌరుడు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్య, నగర సహాయ కార్యదర్శి అల్లిపిరా, కార్యవర్గ సభ్యులు రామాంజినేయులు, చాంద్‌బాషా, సుందర్ రాజు, బాలయ్య, నాయకులు మునాఫ్, రమేష్, శ్రీనివాస్, మాధవ, రాము తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

ఎందరో త్యాగాల ఫలితమే నేడు మనం స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నాం - ఎపిడబ్ల్యూజెయు మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం, ఆగస్టు 14 ప్రభావార్త బ్యూరో

ఎందరో త్యాగాలు ఫలితంగా నేడు మనం స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని నేటి యు వత గుర్తుంచుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు ఎపిడబ్ల్యూజెయు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నేత మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన కొడిమి జర్నలిస్టు కాలనీలో జాతీయ జెండాలను ఎగురవేయించారు. ఈ కార్యక్రమానికి విజయ రాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, నాయక్, రాజారాం, షాకీర్, జానీ, త్యాగరాజు, శ్రీకాంత్ జర్నలిస్టు పిల్లలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలతో ఊరేగిస్తున్న దృశ్యం

##

నేడు స్వతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

- శ్రీసత్యసాయి జిల్లాలో నూతనోత్తేజం - వజ్రోత్సవాలకు సిద్ధమైన శిరసాని కొండల మైదానం - ప్రతి ఇంటిపై ఎగిరిన త్రివర్ణపతాకం - కవాతు నిర్వహించిన జిల్లా కలెక్టర్, ఎస్పి అధికార బృందం - ముఖ్యఅతిథిగా పాల్గొనన్ను మంత్రి గుమ్మనూరు జయరాం

పేరేడ్ గ్రౌండ్‌లో రిహార్సల్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పి తదితరులు

పుష్పగుచ్ఛము అందజేసి జాగిలాన్ని సత్కరిస్తున్న కలెక్టర్

పుట్టపర్తి, ఆగస్టు 14, ప్రభాతవార్త

పరదేశీయుల బానిస శృంఖలాలను తెంచు కొని స్వతంత్ర భారతా వనిగా అవతరించి 75 వసంతాలు పూర్తి చేసుకొని వజ్రోత్సవ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం సర్వ సన్నద్ధమైంది. సేవాతత్పరుడు, భారతజాతి కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం చేసిన భగవాన్ సత్యసాయి బాబా అవతరించిన పవిత్ర పుణ్యక్షేత్రం పుట్టపర్తి వజ్రోత్సవ వేడుకలకు సన్నద్ధమైంది. ఆ మహనీయుని పేరుతో అవతరించిన శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలో 75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవాలను పూర్తి చేసుకొని 76వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా సహజ సుందరమైన శిరసాని కొండల నడుమ విశాల మైదానం రూపాంతం చెందింది. సకల సదుపాయాలు, సౌకర్యాలు, జిల్లా అధికార యంత్రాంగం రూ పొందించింది. భిన్నత్వంలో ఏకత్వాన్ని కలగలిపి జిల్లా సంస్కృతి, సాంప్రదా యాలు, జీవన విధానాన్ని ప్రతిభింభించే శకటాలను ప్రదర్శించ నున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా భావించి నూతన జిల్లాలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల యంత్రాంగం నిమగ్నమైంది.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి – రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల యందు ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని శిరసాని హిల్స్ మైదానాన్ని వారు పరిశీలించి కవాతు నిర్వహించారు. సివిల్, ఎఆర్, స్పెషల్ పార్టీ, హోమ్ గార్డ్, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, ఎక్సైజ్, ఫారెన్స్, ఫైర్ ఆయా శాఖల శకటాల ప్రతినిధులు అధికార, అనధికార పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుల బృందం తదితరులతో మైదానంలో రిహార్సల్స్ నిర్వహించారు. కలెక్టర్ బసంత్ కుమార్ జాతీయ పతాకం ఎగురవేసి పెరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనం ఎక్కి గౌరవ వందనం స్వీకరించారు. విశ్వాసానికి మారుపేరుగా నిలిచి, పలు కీలక కేసుల్లో పేరెన్నికగన్న జాగిలా లకు పుష్పగుచ్చాలు అందించి కలెక్టర్ సత్కరించారు. నూతన సత్యసాయి జిల్లా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రతిష్టాత్మకంగా భావించి సత్వరం సన్నద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ అలంకరణ, పుష్పాలు, ఫ్లెక్సీలు, ఆసీనులైయ్యేందుకు కుర్చీలు, ఇతర మౌళిక సదుపాయాల ఏర్పాట్లను, అన్ని హంగులను సన్నద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, ప్రజా ప్రతినిధులు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు, అధికారులు, ప్రజలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్, తహశీల్దార్ భాస్కర్ నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుట్ర పూరితంగానే నాపై దుష్ప్రచారం

- చంద్రబాబు బ్రీఫ్డ్‌మి వాయిస్‌ను అమెరికా ల్యాబ్‌కు పంపించే దమ్ము ఉందా..- ప్రజా మద్దతుతో కుట్రను ఎదుర్కొంటా - హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్

భారీ కాన్వాయ్‌తో ర్యాలీగా వస్తున్న గోరంట్ల మాధవ్

సమావేశంలో మాట్లాడుతున్న గోరంట్ల మాధవ్

అనంతపురం సిటీ, ఆగస్టు 13 ప్రభాతవార్త

రాజకీయంగా ఎదుగుతున్న తనను అణగదొక్కాలన్న కుట్రతోనే తనపై ఫేక్ వీడియోను సృష్టించి దుష్ప్రచారంచేశారని హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ విమర్శించారు. గోరంట్ల మాధవ్‌పై న్యూడ్ వీడియో వైరల్‌గా మారి జిల్లా పోలీసు అధికారులు అది ఫేక్ వీడియో అని క్లీన్‌చిట్ ఇవ్వడంతో తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన ఎంపి గోరంట్ల మాధవ్‌కు పెద్దఎత్తున ఆయన అనుచరులు, మద్దతు దారులు భారీ కాన్వాయ్‌తో జిల్లాకు తీసుకొచ్చారు. కర్నూలు నుంచి అనంతపురంలోని గోరంట్ల మాధవ్ నివాసం వరకు పెద్ద ఎత్తున కారు ర్యాలీతో చేరుకున్నారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. కొన్ని మీడియా ఛానల్స్ నా ఫేక్ వీడియోలను చూపించి నన్ను డ్యామేజ్ చేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. బిసి సామాజిక వర్గ నేతని కాబట్టే నన్ను రాజకీయంగా దెబ్బతీ యాలని చూశారని, ఇలాంటి వాటికి నేను భయపడనని పేర్కొన్నారు. మొదటి నుంచి అది ఫేక్ వీడియోనని చెబుతున్నప్పటికీ కావాలనే పదేపదే వాటిపై టీడీపీ నేతలు విష ప్రచారం చేశారని, ఆరోపించారు. పోలీసులు తనకు క్లీన్ చిట్ ఇవ్వడం నా నిబద్ధతకు నేను తప్పు చేయలేదనడానికి నిదర్శనమన్నారు. అయితే కొంత మంది టీడీపీ నేతలు తిరిగి ఫేక్ వీడియోని అమెరికాలోని ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు అంటూ మరోమారు పదే పదే వాటిపై చర్చలు లేవనెత్తుతోందన్నారు. అయితే ఓటుకు నోటుకు కేసులో చంద్రబబునాయుడు బ్రీఫ్డ్‌మి అంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికి పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ హైదరాబాద్ వదిలి వచ్చారని, నాటి చంద్రబా బు నాయుడు బ్రీఫ్డ్‌మి వాయిస్‌ను అమెరికా ల్యాబ్‌కు పంపించే ధైర్యం టీడీపీ నేతలకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. తనపై దుష్ప్రచారం చేస్తున్న కొన్ని ఛానెల్స్ చంద్రబాబునాయుడు, లోకేష్‌ల మార్పింగ్ వీడియో లను తాను ఇస్తానని వాటిని ఐదు నిమిషాలైనా మీ ఛానెల్స్‌లో ప్రచారం చేయగలరా అని ప్రశ్నించారు. అదే విధంగా తాను కమ్మకులస్తులకు వ్యతిరే కం కాదని కేవలం చంద్రబాబునాయుడుకి మాత్రమే వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. కమ్మవారికి ఎవరైనా శత్రువు ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడే నని ఆ వాస్తవాన్ని గుర్తించుకోవాలని ఆయన సూచించారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మాధవ్ అభిమానులు, సన్నిహితులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మినరసింహాస్వామిని దర్శించుకున్న మంత్రి గుమ్మనూరు జయరాం

- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఈఓ, అర్చకులు

శ్రీ లక్ష్మినరసింహాస్వామి వారిని దర్శించుకొంటున్న మంత్రి గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహాస్వామివారిని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం దర్శించుకున్నారు. ఆదివారం ఆదివారం మంత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకోగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.విజయ్ కుమార్ అర్చకులతో కలిసి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. మంత్రి శ్రీవారిని దర్శించుకోగా అర్చకులు ఆలయ ప్రాశస్త్యాన్ని తెలియజేసి షాలువాకప్పి పూలమాలతో ఆశీర్వదించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ద్వా రకనాధచార్యులు, బాలాజీచార్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి యువతకు అప్పర చెరువు చెన్నప్ప జీవితం ఆదర్శనీయం

- నగర మేయర్ మహ్మద్ వసీం - చెన్నప్ప కుటుంబీకులకు ఘన సత్కారం

అప్పర చెన్నప్ప కుటుంబీకులతోపాటు నివాళులు అర్పిస్తున్న మేయర్, కమిషనర్ తదితరులు

ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న నాయ కులు, అధికారులు

చెన్నప్ప కుటుంబీకులతో ఆర్డిఓ మధుసూధన్

అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త

నేటి యువతకు అప్పర చెరువు చెన్నప్ప జీవితం ఆదర్శ నీయమని నగర మేయర్ మహ్మద్ వసీం కొనియాడారు. నగరంలోని బుడ్డప్ప నగర్‌లో నివసిస్తున్న స్వాతంత్ర్య సమరయోధుడు అప్పరచెరువు చెన్నప్ప కుటంబీకులు ఆదివారం ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన మహానీయులను స్మరించుకోవడంలో భాగంగా నగరానికి చెందిన దివంగత అప్పర చెరువు చెన్నప్ప కుటుంబాన్ని నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, నగర కమిషనర్ భాగ్యలక్ష్మిలు ఘనంగా సత్కరించారు. చెన్నప్ప కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్వాతంత్ర్య సాధనకు చెన్నప్ప చేసిన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబాన్ని గుర్తించి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల చెన్నప్ప వారసులుగా తాము గర్విస్తున్నామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. తమ పాలక వర్గం, అధికారులు చెన్నప్ప కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. చెన్నప్ప జీవితాన్ని నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కుల వివక్ష ఎక్కువగా ఉన్న కాలంలోనే స్వాతంత్ర్య సాధన కోసం చెన్నప్ప చేసిన పోరాటం మరువలేనిదన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం సత్యగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపిన పోరాట యోధుడు అప్పరచెరువు చెన్నప్ప అని కొనియాడారు. స్వాతంత్ర్య సాధన కోసమే కాకుండా దళితుల విద్య కోసం కూడా చెన్నప్ప చేసిసన సేవలు మరువలేనివని, అలాంటి మహానీ యుని కుటుంబాన్ని సత్కరించే అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనంతపురం ఆర్డిఓ మధుసూధన్ సాయంత్రం విచ్చేసి కుటుంబసభ్యులను పలకరించి, చెన్నప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సంద ర్భంగాకుటుంబ సభ్యులు భావితరాలకు స్ఫూర్తిని ఇచ్చే విధంగా అప్పర చెన్న ప్ప విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లీలావతి, కమల్ భూషణ్, లావణ్య, మీనాక్షమ్మ, అదనపు కమిషనర్ రమణారెడ్డి, నాయకులు చిన్ని, నాగార్జున, ఖాజా, రవి, సచివాలయ సిబ్బంది, కుటుంబ సభ్యులు చెన్నప్ప మనవళ్లు తుంపెర హరికిషోర్, రాజా రమేష్, మనవరాలు సుజాత, ప్రసన్నకుమారి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపి రంగయ్య

అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అనంతపురం పార్లమెంట్ నియోజ కవర్గ పరిధిలోని అనంతపురంకి చెందిన ఈశ్వరమ్మకు 14వేలు, తరిమెల గ్రామానికి చెందిన ముత్యాలమ్మకి 24వేలు, లక్ష్మిదేవికి 24వేలు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అనంతపురం ఎంపి తలారి రంగయ్య చేతులు మీదుగా లబ్దిదారు లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఐజికి శుభాకాంక్షలు తెలపిన ఎంపి రంగయ్య

ఐజికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపి రంగయ్య

అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో

పోలీస్ ఐజి వెంకటరామిరెడ్డికి ఇండియన్ పోలీస్ ప్రెసిడెంట్ మెడల్ వచ్చిన సందర్భ ంగా అనంతపురం ఎంపి తలారి రంగయ్య మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శుభా కాం క్షలు తెలియజేశారు.

అనంత రూరల్ మండలానికి రెగ్యులర్ ఎంపిడిఓను నియమిస్తారా

లేకపోతే ఇన్‌చార్జ్ ఎంపిడిఓలతో కాలం గడుపుతారా, - రెండు నెలలా క్రితం రెగ్యులర్ ఎంపిడిఓగా శివారెడ్డి నియామకం. ఆయనకు ధర్మవరం డివిజన్ డిఎల్‌డిఓగా ప్రమోషన్ - రెగ్యులర్ ఎంపిడిఓ లేకపోతే అటు అధికారులు ఇటు పాలకులు సతమతం

రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయము

అనంతపురం రూరల్,ఆగస్టు14 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలో గల 63 మండలాలో ఒకటైన అనంత రూరల్ మండలం అన్ని మండలలాకంటే పెద్ద మండలంతో పాటు ఈ మండలానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రతినిత్యం వహించడం జరుగుతున్నఈ మండల పరిషత్ కార్యాయానికి మాత్రం రెగ్యులర్ ఎంపిడిఓను నియమించడంలోజిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోరెగ్యులర్ అధికారి లేక అటు కార్యాలయ సిబ్బంది,అధికారులు,ఇటు ప్రజాప్రతినిధులు సతమతం అవడం జరుగుతుంది.గత పది నెల కాలంలో ఈ మండలానికి నాలుగురు ఇన్‌చార్జ్ ఎంపిడిఓలను నియమించడం జరిగింది తప్ప జిల్లా అధికారులు రెగ్యులర్ ఎంపిడిఓను మాత్రం నియమించడంలోజిల్లా అధికారులు ఎందుకు చోరవ చూపడంలేదో అర్థం కావడంలేదని పలుపురు నాయకులు,ప్రజలు వాపోవడం జరుగుతుంది.గత రెండు నెలల క్రితం రెగ్యులర్ ఎంపిడిఓగా శివారెడ్డిని నియమించడం జరిగింది. నేడు ఆయనకు ధర్మవరం డివిజన్ డిఎల్‌డిఓగా ప్రమోషన్ రావడంతో సోమవారం రిలీవ్ కావడం జరుగుతుంది ఆయన ఇక్కడ నుంచి రిలీవ్ అయితే మళ్లీ ఇక్కడ రెగ్యుగర్ ఎంపిడిఓ స్థానం ఖాళీ అవుతుంది. ఖాళీ అయే పోస్ట్‌ను రెగ్యులర్‌తో భర్తీ చేస్తారా,లేకపోతే ఇన్‌చార్జ్‌లతో కాలం గడుపుతారో చూడాలి. ఈ మండలానికి రావడానికి ఏ అధికారి మొగ్గు చూపడంలేద అనే సందేహం కలుగుతుందని నాయకులు వాపోవడం జరుగుతుంది ఎందుకు అంటే ఇక్కడకు వచ్చే అధికారి ఇద్దరు ఎమ్మెల్యే పరిధిలో పని చేయాలసి వస్తుంది ఒక ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉంటే మరోక్క ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉండాలిఇద్దరు ఎమ్మెల్యేలకు అనుకులంగా ఉంటుసర్దుకుపోయే మనస్సు ఉన్న అధికారిఅయితేనే ఇక్కడ పనిచేయగలడుఅనే ప్రచారం కుడా జరుగుతుంది.అంతే కాక ఇక్కడ 25 గ్రామ పంచాయితీలు 25 మంది సర్పంచులు,36 మంది ఎంపిటిసిలు కలిగిన అతి పెద్ద మండలం అయిన ఈ మండలానికి మాత్రం రెగ్యులర్ ఎంపిడిఓనునియమించకుండాజిల్లా అధికారులుగత 10 నెలలుగా ఇన్‌చార్జ్ ఎంపిడిఓలతోనే కాలం సాగించడంతో అటు కార్యాలయ సిబ్బంది,మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంక ఎంత కాలం ఇలాగే ఇన్‌చార్జ్ అధికారి కింద పని చేయాలసి వస్తుందా లేక రెగ్యులర్ అధికారి కింద పనిచేసే భాగ్యం కలుగుతుందో లేదో అనే సతమతం అవుతుట్లు సమాచారం. ?ఇప్పటికైనా జిల్లా అధికారులు మండలానికిరెగ్యులర్ ఎంపిడిఓను నియమిస్తారో లేక ఇన్‌చార్జ్‌లతోనే కాలం గడుపుతారో వేచిచూడాలి.

సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న మంత్రి జయరాం

మంత్రికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్

(మొదటి పేజీ తరువాయి) ఘనస్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్, డిఆర్‌ఓ పి.కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డ్వామా పిడి రామాంజినేయులు, పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వివిధ కుల సంఘాల నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్‌పిలు స్వాతంత్ర వేడుకల ఏర్పాట్ల గురించి మంత్రికి వివరించారు.